# MODEL PAPER

## ద్రవ్యం, బ్యాంకింగ్ మరియు ప్రభుత్వ విత్తం

1) 2011-12 బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీ పెట్టుబడుల ఉపసంహారణ ద్వారా ఎంత మొత్తాన్ని ఉపసంహరించాలని ప్రతిపాదించెను.

1) 20,000 కోట్లు 2) 30,000 కోట్లు
3) 40,000 కోట్లు 4) 50,000 కోట్లు

2) ఫియట్ ద్రవ్యం (Fiat Money) అనగా

1) విదేశీ బ్యాంకులచే అమోదించబడినది
2) ద్రవ్య అధికారులచే స్వీకరించబడినది
3) ప్రభుత్వంచే అమోదించబడినది
4) ఏదీ కాదు

3) టోకు ధరల సూచీ నిర్మాణానికి ఏ సంవత్సరాన్ని ఆధార సంవత్సరముగా తీసుకొంటున్నారు?

1) 1993-94 2) 1999-2000
3) 2004-05 4) 2009-10

4) బ్యాంకులో డిపాజిట్ చేయుటకంటే తమవద్ద నగదు ప్రజలు ఉంచుకోవడాన్నే ప్రజలు ఇష్టపడితే, అది దేనికి దారి తీయును?

1) ద్రవ్య సప్లై పెరుగును
2) బ్యాంకుల పరపతి తగ్గును
3) బ్యాంకుల పరపతి పెరుగును
4) వడ్డీరేటు పెరుగును

5) ఫిషర్ సమీకరణములో V, కేంబ్రిడ్జ్ వినిమయ సమీకరణములో K, ల మధ్య సంబంధము.

1) $V = \frac{I}{K}$
2) $V = \frac{I}{I+K}$
3) $V = I+K$
4) $V = I-K$

6) వస్తు మార్పిడి పద్ధతి సాధ్యం కాదు, ఎప్పుడు అనగా

1) ఒక ప్రామాణిక వస్తువుని మాధ్యమంగా వాడినపుడు
2) కోర్కెల మధ్య పరస్పర అంగీకారం లేనపుడు
3) యూనిట్ ఆఫ్ ఎకౌంట్ లేనపుడు
4) విలువల కొలమానం లేనపుడు

7) క్రింది వానిలో విచక్షణాత్మక పరపతి నియంత్రణ పద్ధతి ఏది?

1) బహిరంగ మార్కెట్ చర్యలు
2) బ్యాంకురేటు
3) నగదు నిల్వల నిష్పత్తి
4) నైతికోత్ప్రేధ

8) భారత దేశములో ఆదాయపు పన్ను?

ఎ) అనుపాతం బి) పురోగామి
సి) ప్రత్యక్ష డి) పరోక్ష

1) ఎ మరియు సి 2) ఎ,బి, మరియు సి
3) బి మరియు సి 4) సి మరియు డి

9) భారతదేశములో కేంద్రబ్యాంకు విధులను నిర్వర్తించే బ్యాంకు ఏది?

1) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
2) ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
3) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

10) మొత్తం రాబడులకంటే మొత్తం వ్యయం ఎక్కువగా ఉంటే ఉద్భవించే లోటు?

1) రెవిన్యూ లోటు 2) బడ్జెటరీ లోటు
3) కోశలోటు 4) ఏది కాదు

11) 2011-12 బడ్జెట్‌లో MAT (Minimum Alternative Tax) ని ఎంత శాతమునకు పెంచేందుకు ప్రతిపాదించెను?

1) 15 నుంచి 18% 2) 18 నుంచి 20%
3) 16 నుంచి 18.5% 4) 18 నుంచి18.5%

12) Bull Speculators భవిష్యత్‌లో భాండ్ల దరలు ఈ విధంగా ఉంటాయని అంచనా వేస్తారు?

1) తగ్గును
2) పెరుగును
3) మార్పుకాదు
4) ఒడిదుడుకులకు లోనగును

13) RBI యొక్క కరెన్సి నోట్లు జారీ చేసే విభాగము కనీసం ఎంత బంగారు నిల్వలను కలిగి ఉండాలి?

1) 85 కోట్లు 2) 115 కోట్లు
3) 515 కోట్లు 4) 200 కోట్లు

14) క్రింది వానిలో ఫిషర్ వినిమయ సమీకరణం ఏది?

1) MV = PT
2) $P = \frac{MV}{T}$
3) $P = \frac{MV + M^1V^1}{T}$
4) పైవన్నియు

15) గ్రేషమ్ సూత్రము?

1) వినియోగము మరియు డిమాండు
2) సప్లై, డిమాండు
3) ద్రవ్య చలామణి
4) లోటు విత్తము

16) Legal Tender Money అనగా

1) లోహ నాణెంలు రూపంలో గలది
2) సులభంగా పరివర్తన చెందేది
3) కరెన్సీ రూపంలో ఉండేది
4) చట్టం మద్దతు కల్గి, దానిని తిరస్కరిస్తే శిక్షింప వీలు కలిగినది.

17) లీడ్ బ్యాంకు పథకము ఈ సంవత్సరములో ప్రవేశ పెట్టబడినది?

1) 1960    2) 1969
3) 1970    4) 1971

18) ద్రవ్యానికి తప్పని సరిగా ఉండవల్సిన లక్షణాలో కానిది ఏది?

1) విలువల కొలమానం
2) నిల్వల లక్షణం
3) అంతర్గత విలువ
4) సాధారణ అమోద యోగ్యత

19) క్రింది వానిలో తక్కువ ద్రవ్యత్వ ఆస్థి ఏది?

1) యంత్రం    2) ద్రవ్యం
3) షేర్లు    4) బాండ్లు

20) ద్రవ్యమును "Money is what money does" అని నిర్వచించినది?

1) ప్రొఫెసర్ ఫ్రిడ్‌మన్    2) ప్రొఫెసర్ ఫిషర్
3) ప్రొఫెసర్ రాబిన్‌సన్    4) ప్రొఫెసర్ వాకర్

21) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణానికి కారణం?

1) వడ్డీ రేటు పెరుగుదల
2) బ్యాంక్ పరపతి తగ్గుదల
3) వినియోగ వ్యయం పెరుగుదల
4) వేతనాలు తగ్గుదల

22) భారత దేశములో కరెన్సీనోట్ల జారీ ఈ సూత్రము ఆధారముగా జరుగుతుంది?

1) Partial Fiduciary system
2) Minimum issue system
3) Minimum Reserve system
4) Proportional Reserve sysem

23) అన్ని అస్తుల కంటే ద్రవ్యానికి అత్యధిక ద్రవ్యత్వం ఉండటానికి గల కారణము?

1) దీనిని వెంటనే ఏ ఆస్తులలోకైనా మార్చుకోవచ్చు
2) సులభంగా నిల్వచేయవచ్చు
3) ద్రవ్యం కలిగి ఉన్నవారికి ఆదాయాన్నిచ్చును
4) దీనికి రవాణా వ్యయం ఉండదు.

24) బ్యాంకుల జాతీయకరణకు సంబంధించి క్రిందివానిలో సరియైన క్రమము ఏది?

1) స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI), RBI, 14 వాణిజ్య బ్యాంకులు, 6 వాణిజ్య బ్యాంకులు
2) RBI, 14 వాణిజ్య బ్యాంకులు, SBI, 6 వాణిజ్య బ్యాకుంలు
3) RBI, SBI, 14 వాణిజ్య బ్యాంకులు, 6 వాణిజ్య బ్యాంకులు
4) 14 వాణిజ్య బ్యాంకులు, 6 వాణిజ్య బ్యాంకులు, RBI, SBI.

25) క్రింది వానిలో కొనుగోలు దారుడి యొక్క వస్తుధరను ప్రత్యక్షముగా పెంచడానికి దోహద పడనిది.

1) దిగుమతి సుంకము    2) ఆక్ట్రాయ్
3) అమ్మకపు పన్ను    4) ఆదాయపు పన్ను

26) ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడుల ఉపసంహరణల ద్వారా వచ్చిన రాబడి బడ్జెట్‌లో ఈ భాగానికి చెందుతుంది?

1) రెవిన్యూ రాబడులు
2) పన్నేతర రాబడులు
3) ఋణేతర మూలధన రాబడులు
4) ఋణమూలధన రాబడులు

27) లాఫర్ కర్వ్ (Laffer Curve) వీటి మధ్యగల సంబంధాన్ని వ్యక్త పరుచును?

1) పన్నురేటు మరియు పన్నురాబడి
2) పన్నురేటు మరియు ఉపాధి
3) పన్నురేటు మరియు ఆదాయము
4) పన్నురేటు మరియు ప్రభుత్వవ్యయము

28) వ్యవసాయ ఆదాయపు పన్ను?
1) రాష్ట్రాలు విధించి వసూలు చేసుకుంటాయి.
2) కేంద్రం విధించి వసూలు చేసి రాష్ట్రాలకి అందిస్తుంది.
3) కేంద్రం విధించినప్పటికీ రాష్ట్రాలు వసూలు చేసి ఉపయోగించుకుంటాయి.
4) ఏదీ కాదు.

29) భారతదేశములో సంస్కరణల తరువాత స్థూల పన్ను రాబడిలో ప్రత్యక్ష పన్నుల వాటా?
1) తగ్గుచున్నది
2) పెరుగుచున్నది
3) మొదట పెరిగి తరువాత తగ్గుచున్నది.
4) మార్పురాలేదు.

30) పరోక్ష పన్నులను ఈ కారణం వల్ల వ్యతిరేకిస్తారు?
1) వసూలు చేయడం కష్టం
2) తిరోగమన స్వభావాన్ని కలిగి ఉంటాయి
3) సరిపడినంత రాబడిని పొందలేము
4) ధనికులపై ప్రతికూల ప్రభావం చూపును.

31) భారత ప్రభుత్వ రెవెన్యూ వ్యయములో 2010-11 సంవత్సరానికి ఎక్కువ వ్యయము దీనిపై జరిగెను.
1) రక్షణ వ్యయము
2) వడ్డీ చెల్లింపులు
3) సబ్సిడీలు
4) అంతర్గత బద్రతపై వ్యయము.

32) కేంద్ర ప్రభుత్వానికి అధిక రాబడినిచ్చిన పన్నులలో ఒకటి అయిన ఎక్సైజ్ సుంకం దీనిపై విధించబడును?
1) వస్తువుల అమ్మకం
2) వస్తు ఉత్పత్తి
3) వస్తువుల వినియోగం
4) వస్తువులను తిరిగి అమ్మడం

33) 2011-12 బడ్జెట్ అంచనాలలో కోశలోటు (GDPలో శాతముగా) ఎంత ఉండగలదని అంచనా వేసెను?
1) 5.5%   2) 3.9%
3) 4.6%   4) 3.4%

34) భారతదేశ బడ్జెట్‌లో అనావశ్యకమైన లోటు ఏది?
1) కోశలోటు   2) బడ్జెటరీ లోటు
3) రెవెన్యూ లోటు   4) ప్రాథమిక లోటు

35) స్టాగ్ ఫ్లేషన్ (Stag Flation) పరిస్థితిలో ఉండే లక్షణము?
1) deflation and rising unemployment
2) inflation and rising employment
3) inflation and rising unemployment
4) Stagnant employment and deflation

36) బ్యాంకు రేటు అనగా
1) ప్రజలనుంచి స్వీకరించిన డిపాజిట్లపై వాణిజ్య బ్యాంకులు ఇచ్చే వడ్డీరేటు
2) వాణిజ్య బ్యాంకుల యొక్క వినిమయ బిల్లును కేంద్ర బ్యాంకు రీడిస్కౌంట్ చేసే రేటు.
3) వాణిజ్య బ్యాంకుల యొక్క ప్రైమ్ లెండింగ్ రేటు
4) వాణిజ్య ఖాతాదారులకిచ్చే ఋణాలపై విధించే వడ్డీ రేటు

37) క్రింది వానిలో రాష్ట్ర ప్రభుత్వం విధించి, కేంద్రంతో పంచుకున్న పన్ను ఏది?
1) నీటి పారుదలపై పన్ను
2) వ్యవసాయ ఆదాయంపై పన్ను
3) వినోదపు పన్ను
4) ఏదీ కాదు

38) ద్రవ్యం యొక్క అంతర్గత విలువ, ముఖ విలువ సమానంగా ఉంటే దానిని ఈవిధముగా పిలుస్తారు?
1) Token Money   2) Full-bodied Money
3) Quasi Money   4) Fiat Money

39) శూన్యాధార బడ్జెట్ యొక్క ప్రధాన సుగుణం?
1) పన్ను వసూలు వ్యయం తగ్గును
2) లాభాలు పెరుగును
3) లోటు విత్తం శూన్యమగును
4) ప్రభుత్వ వ్యయ హేతుబద్దీకరణ

40) ఫ్రీడమన్ ప్రకారం ద్రవ్యరాశి సిద్ధాంతం ప్రాథమికంగా ఈ రకమైన సిద్ధాంతం?
1) వాస్తవ ఉత్పత్తిని నిర్ణయించే సిద్ధాంతం
2) ధరలస్థాయిని నిర్ణయించే సిద్ధాంతం
3) ద్రవ్య డిమాండ్ సిద్ధాంతం
4) సహజ నిరుద్యోగిత సిద్ధాంతం

41) 13వ ఫైనాన్స్ కమిషన్ సిఫార్సుల ప్రకారము పంపిణీ చేయదగిన నికర కేంద్రపన్నులలో రాష్ట్రాలకు బదిలీ చేసేవాటా?
1) 29.5%   2) 30.5%
3) 32%   4) 32.5%

42) కోశలోటు నుంచి వడ్డీ చెల్లింపులు తీసివేస్తే వచ్చేది?
1) ప్రాథమిక లోటు   2) రెవెన్యూ లోటు
3) బడ్జెట్ లోటు   4) Monatised deficit

43) ద్రవ్య సరఫరా వృద్ధిరేటు స్థిరంగా ఉండి, ఉత్పత్తి పెరిగితే?
1) ధరల స్థాయి తగ్గుతుంది
2) ధరల స్థాయి పెరుగుతుంది
3) ధరల స్థాయి మార్పు రాదు
4) ఏది కాదు

44) దేశములో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు భారత ప్రభుత్వము తీసుకున్న చర్య?
1) ఆహార ధాన్యాల ఎగుమతులు, ఫ్యూచర్ ట్రెడింగ్ పై నిషేధము విధించుట.
2) ఎంపిక చేసిన ఆహార వస్తువులపై సూన్య దిగుమతి సుంకము విధించుట.
3) ప్రభుత్వ రంగమే పప్పుధాన్యాలు, పంచదార దిగుమతి చేసుకొనేందుకు అనుమతించుట.
4) పైవన్నియు.

45) బహుళ బ్యాంకింగ్ వ్యవస్థ నగదు నిల్వల నిష్పత్తి 10% అయిన ఒక బ్యాంకు 100రూ.లు నగదు డిపాజిట్‌ను స్వీకరించినదనుకోండి? ఈ అదనపు నగదు అధారంగా సృష్టించబడ్డ అదనపు డిపాజిట్లు దీనికి సమానం?
1) 9,000 2) 10,000
3) 1,100 4) 900

46) ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు 1) నగదు నిల్వల నిష్పత్తి మరియు 2) బ్యాంక్ రేటులో ఎటువంటి మార్పులు చెయ్యాలి?
1) 1 పెంచి 2ను తగ్గించాలి
2) 2 పెంచి 1ని తగ్గించాలి
3) 1 మరియు 2ను పెంచాలి
4) 1 మరియు 2లను తగ్గించాలి

47) ద్రవ్య ప్రసార వేగముపై క్రింది వానిలో ప్రభావము చూపనిది ఏది?
1) ద్రవ్యపరిమాణము
2) వ్యాపార సంస్థల అమ్మకపు వ్యయాలు
3) పరపతి సౌకర్యాలు
4) వ్యాపార పరిస్థితులు

48) క్రిందివానిలో ఏ సంవత్సరములో పన్నురాబడి (GDPలో శాతముగా) అధికముగా నమోదు అయినది?
1) 2005-06 2) 2006-07
3) 2007-08 4) 2008-09

49) ద్రవ్యోల్బణము వల్ల క్రింది వానిలో ఎవరిపై ప్రతికూల ప్రభావము పడును?
ఎ) అవ్య వస్థీకృత రంగములో గల వేతన దారులు
బి) లాభాలను ఆర్జించే వారు
సి) జీతాలు పొందేవారు (Salaries indexed to inflation)
డి) స్థిరముగా పించను పొందేవారు.

క్రింది కోడ్‌ను ఉపయోగించి సరియైన దానిని ఎన్నుకొనండి?
1) ఎ&బి 2) సి&డి
3) ఎ&డి 4) బి&సి

50) 'సాధారణంగా పన్నురేటు పెరిగితే పన్ను ఆదాయం పెరుగును. కాని పన్నురేటు తగ్గించినా అది గణనీయంగా పన్ను ఆదాయంను పెంచును' అని అభిప్రాయ పడినది?
1) అర్థర్ లాఫర్ 2) రాబర్ట్ లుకాస్
3) హెర్బర్ట్ సైమన్ 4) జె.బిస్

51) మిల్టన్-ఫ్రిడ్‌మన్ ప్రకారము ద్రవ్య డిమాండ్‌ను నిర్ణయించే కారకము కానిది?
1) సమిష్ఠి సంపద
2) ముందు జాగ్రత్త ఉద్దేశ్యము
3) వివిధ రూపాలలోనున్న ఆస్థులపై వచ్చే ప్రతి ఫలము
4) భౌతికరూపములో గల మానవ మూలధన వస్తువులు.

52) రిజర్వు బ్యాంకు మూడు ద్రవ్య సప్లై మానాలను, మూడు ద్రవ్యత్వ మానాలను గణిస్తుంది.వీనికి సంబంధించి క్రింది వానిలో సరికానిది ఏది?
1) $M_1$= ప్రజల కరెన్సీ+బ్యాంకుల వద్ద డిమాండ్ డిపాజిట్లు
2) $M_2$= $M_1$+ పొదుపు డిపాజిట్లలోగల టైమ్ లయబిలిటీ పోర్షన్+సంవత్సరములో పరిపక్వత పొందే కాలపరిమితి డిపాజిట్లు.
3) $M_3$= $M_2$+ సంవత్సరము తరువాత పరిపక్వత చెందేకాల పరిమితి డిపాజిట్లు+Call borrowings.
4) $L_1$=నూతన $M_2$+పోస్టాఫీసు వద్దగల అన్నిరకాల డిపాజిట్లు.

53) ఫిషర్ వినిమయ సమీకరణానికి సంబంధించి (MV=PT) క్రిందివానిలో సరియైనది ఏది?
1) M రెట్టింపు అయితే V స్థిరమైనపుడు ధర సగమగును.
2) M మరియు T లు రెట్టింపు అయితే V స్థిరమైనపుడు P సగమగును.
3) M రెట్టింపు అయితే V,T లు స్థిరమయినపుడు P కూడా రెట్టింపు అగును.
4) M రెట్టింపు అయితే V సగమయి,T స్థిరమై, P మూడురెట్లు అగును.

54) క్రింది వానిలో ఏ సాధనాన్ని "ఎంపిక చేసిన పరపతి నియంత్రణగా" పిలుస్తారు?
1) చట్టబద్ద ద్రవ్యత్వ నిష్పత్తిని నిర్ణయించుట
2) బ్యాంకులు రిజర్వు నిష్పత్తిని మార్చుట
3) నిర్ధిష్ట సెక్యూరిటీలపై ఋణము ఇచ్చేటపుడు మార్జిన్లు మార్చుట
4) డిస్కౌంట్ రేటు మార్చుట

55) క్రింది ద్రవ్యత్వ ఆస్తులకు సంబంధించి.

ఎ) బ్యాంకుల వద్ద డిమాండ్ డిపాజిట్లు

బి) బ్యాంకుల వద్ద కాలపరిమితి డిపాజిట్లు

సి) బ్యాంకుల వద్ద పొదుపు డిపాజిట్లు

డి) కరెన్సీ.

ద్రవ్యత్వము తగ్గుచున్న క్రమములో సరియైన క్రమము ఏది?

1) a,d,c,b 2) b,c,d,a

3) d,a,b,c 4) d,a,c,b

56) మిగిలిన కారకాలన్నీ స్థిరముగా వున్నపుడు బ్యాంకు యొక్క ద్రవ్యత్వానికి, లాభ దాయకతకు మధ్య సంబంధము?

1) ధనాత్మక లీనియర్ సంబంధము

2) ధనాత్మక నాన్‌లీనియర్ సంబంధము

3) వీటి మధ్య సంబంధము లేదు

4) విలోమ సంబంధము

57) ద్రవ్యత్వ వలయమువద్ద (Liquidity trap) వద్ద

1) చాలా తక్కువ వడ్డీరేటు ఉండును

2) చాలా ఎక్కువ వడ్డీరేటు ఉండును

3) సాధారణ వడ్డీరేటు ఉండును

4) ఏదీ కాదు

58) బహిరంగ మార్కెట్లో రిజర్వ్‌బ్యాంక్ సెక్యూరిటీలను కొనుగోలు చేస్తే సాధారణంగా పరపతి అనేది?

1) కొనుగోలు చేసిన మొత్తము కంటే తక్కువ మొత్తంలో సంకోచించును.

2) కొనుగోలు చేసిన మొత్తము కంటే ఎక్కువ మొత్తములో సంకోచించును.

3) మార్పు రాదు

4) కొనుగోలు చేసిన మొత్తము కంటే ఎక్కువగా వ్యాకోచించును.

59) $M_3$ ని సమిష్టి ద్రవ్య వనరు అందురు.దీనిలో భాగాలేవి?

1) ప్రజల వద్ద ద్రవ్యం+RBI వద్దగల ఇతర డిపాజిట్లు

2) డిమాండ్ డిపాజిట్లు+బ్యాంకుల వద్దగల కాలపరిమితి డిపాజిట్లు

3) 1+కాలపరిమితి డిపాజిట్లు

4) 1మరియు2.

60) $M_2$ ద్రవ్య సప్లయిలో భాగము?

1) ప్రజల వద్దగల ద్రవ్యము+RBI వద్దగల ఇతర డిపాజిట్లు

2) 1+పోస్టాఫీసు వద్దగల పొదుపు డిపాజిట్లు

3) 1+బ్యాంకుల వద్దగల డిమాండ్ డిపాజిట్లు

4) 2+బ్యాంకుల వద్దగల డిమాండ్ డిపాజిట్లు.

61) శుద్ధ వస్తుమార్పిడి పద్ధతిలో

1) ఆవు ద్రవ్యంగా ఆమోదించబడును

2) ఎంపిక స్వేచ్ఛ పరిమితము

3) స్త్రీలే అన్ని కొనుగోళ్ళు, అమ్మకాలు నిర్వహిస్తారు.

4) ఏదీ కాదు

62) క్రింది డిపాజిట్లలో ఏది Medium of exchange గా పని చేయునది?

1) కరెంట్ మరియు పొదుపు

2) స్థిర మరియు పొదుపు

3) కరెంట్ మరియు స్థిర

4) స్థిర మరియు పోస్టాఫీస్ డిపాజిట్లు

63) ప్రతి ద్రవ్యోల్బణము వీరికి లబ్ధి చేకూర్చును?

ఎ) జీతము పొందేవారు బి) పింఛనుదార్లు

సి) ఈక్విటిదార్లు డి) రుణ గ్రహీతలు

1) a & b 2) a, b & c

3) a & d 4) b, c & d

64) కేంద్ర బ్యాంక్ (RBI)నియంత్రిత ద్రవ్యవిధానము క్రిందివానిలో దేనిని తెలియచేయును?

1) బ్యాంకుల లాభాలు తగ్గించుకోమని ఆదేశముజారీ

2) కేంద్రబ్యాంకు ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేయుట

3) వ్యాపార వ్యవహారాల స్థాయి పెంచుటకు

4) ఏది కాదు

65) కాగితపు ద్రవ్యానికి మద్దతుగా పూర్తిగా బంగారము ఉండి ఆ ద్రవ్యాన్ని బంగారములోకి మార్చుకోవడానికి వీలుంటే?

1) ప్రాతినిధ్య కాగిత ద్రవ్యము

2) పరివర్తనీయ కాగిత ద్రవ్యము

3) అపరివర్తనీయ కాగితపు ద్రవ్యము

4) ఫియట్ ద్రవ్యము

66) ఐచ్ఛిక ద్రవ్యానికి సంబందించి సరికానిది?

1) ప్రభుత్వము యొక్క అధికార ఆమోదముద్ర లేని ఒక రకమైన ద్రవ్యము

2) ప్రజలు తప్పనిసరిగా ఆమోదించవలసి అవసరము లేదు.

3) కొంతవరకూ దీనిద్వారా చెల్లింపులు జరుగును

4) చెక్కులు, డ్రాఫ్టులు ఐచ్ఛిక ద్రవ్యానికి చెందినవే.

67) క్రిందివానిలో సరికానిది.

1) ద్రవ్యత్వాభిరుచి సిద్ధాంతము - కీన్స్

2) పోర్ట్‌ఫోలియో ద్రవ్య డిమాండ్ సిద్ధాంతము- టోబిన్

3) ఇన్వెంటరీ ద్రవ్య డిమాండ్ సిద్ధాంతము-భౌమల్

4) ఆధునిక ద్రవ్యరాశి సిద్ధాంతము- విక్సెల్

68) లోటు విత్తము యొక్క ప్రభావము.

1) ఎల్లప్పుడూ ద్రవ్యోల్బణానికి దారితీయును

2) ఎప్పుడూ ద్రవ్యోల్బణానికి దారితీయదు

3) కొన్నిసార్లు ద్రవ్యోల్బణానికి దారితీసి మరికొన్ని సార్లు దారితీయకపోవచ్చు. అదిలోటు విత్తము ఉపయోగించిన తీరుపై ఆధారపడి ఉండును.

4) సరియైన చర్యలు తీసుకోకపోతే ఎల్లప్పుడూ ద్రవ్యోల్బణానికి దారితీయును.

69) భారత దేశంలో నల్లద్రవ్యం యొక్క ప్రభావము?

1) ధరలు మాత్రమే పెరుగుట

2) ఆడంబర వినియోగం ప్రోత్సహించుట

3) ప్రభుత్వరాబడి తగ్గటానికి కారణమగుట

4) పైవన్ని ప్రభావాలు కనబడుట.

70) భారత ప్రభుత్వ మూలధన బడ్జెట్‌లో భాగముగా ఉన్నది.

ఎ) RBI నుంచి తీసుకున్న ఋణాలు

బి) విదేశీ ప్రభుత్వాలనుంచి తీసుకున్న ఋణాలు

సి) రోడ్లు, భవనాలు, యంత్రాలు మొదలగు వాటిని సమకూర్చేందుకు చేసే వ్యయము.

డి) రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు యిచ్చే ఋణాలు.

వీటినుంచి సరియైనది ఎన్నుకోండి?

1) ఎ, బి & డి     2) బి & సి

3) ఎ మాత్రమే     4) ఎ, బి, సి, & డి

71) గతరెండు దశబ్దాల నుంచి ప్రభుత్వ ఋణం పెరగటానికి కారణం కానిది.

1) అభివృద్ధి ప్రణాళికలకు అవసరమైన విత్తాన్ని దేశీయ మార్గాలలో సమకూర్చుకోవడంలో వైఫల్యం

2) వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు సాంకేతిక సహాయ రూపంలో విదేశీఋణం అవసరమగుట.

3) సరిపడినవన్ని ఎగుమతులు చేయడంలో వైఫల్యం

4) విదేశీఋణం తీసుకోవడంలో వ్యయం తగ్గుట.

72) మొత్తం పన్ను రాబడిలో పరోక్ష పన్ను రాబడి నిష్పత్తి పెరుగుతుంటే అది దీనికి దారి తీయును?

ఎ) ధరల స్థాయిలో పెరుగుదల

బి) ధనికులపై అధిక పన్ను భారం

సి) పేదవారిపై అధిక పన్నుభారం

డి) పన్ను రాబడిలో తగ్గుదల

1) a & b     2) a & c

3) a, b & d     4) a, c & d

73) అమ్మకపు పన్నుభారం పూర్తిగా అమ్మకం దారుడిపై ఈ సందర్భంలో పడుతుంది.

1) వస్తువు డిమాండ్ పూర్తి వ్యాకోచత్వం ఉన్నప్పుడు

2) వస్తువు డిమాండ్ పూర్తి అవ్యాకోచం ఉన్నప్పుడు.

3) డిమాండ్ రేఖ ఏకత్వ వ్యాకోచంగా ఉన్నప్పుడు.

4) వస్తువు డిమాండ్ సాపేక్ష వ్యాకోచంగా ఉన్నప్పుడు

74) 2012 ఏప్రిల్ 1 నుంచి అమలుకాబోయే ప్రత్యక్ష పన్నుల కోడ్ (DTC) దీనిస్థానంలో వస్తుంది.

1) ఆదాయ పన్ను చట్టం-1961

2) సంపద పన్నుచట్టం-1957

3) 1 & 2

4) ఇది నూతనంగా స్వతంత్రంగా ప్రవేశ పెట్టబడేవి.

75) ప్రజల వద్ద కరెన్సీ 500 కోట్లు, వాణిజ్య బ్యాంకుల వద్ద డిమాండ్ డిపాజిట్లు 2,500 కోట్లు, కాలపరిమితి డిపాజిట్లు 5 వేలకోట్లు, RBI వద్ద ఇతర డిపాజిట్లు 50 కోట్లు, పోస్టాఫీసు వద్ద పొదుపు డిపాజిట్లు 200 కోట్లు ఉన్న యెడల $M_1$ ద్రవ్య సప్లై దీనికి సమానము.

1) రూ॥3,050 కోట్లు

2) రూ॥5,500 కోట్లు

3) రూ॥8,000 కోట్లు

4) రూ॥8050 కోట్లు

76) ద్రవ్యరాశి సిద్ధాంతము తెలియచేసేవి ఏమనగా?

1) ధరల పెరుగుదల లేదా తగ్గుదల ప్రసారవేగంతో ప్రత్యక్ష అనుపాత సంబంధాన్ని కలిగి ఉంటుంది.

2) ధరల పెరుగుదల లేదా తగ్గుదల ద్రవ్యంతో ప్రత్యక్ష అనుపాత సంబంధాన్ని కలిగి ఉంటుంది.

3) ధరల పెరుగుదల లేదా తగ్గుదల ఉత్పత్తితో విలోమ సంబందాన్ని కలిగి ఉంటుంది.

4) ఏదీ కాదు

77) క్రిందివానిలో సరికానిది.

1) సంస్కరణలకు పూర్వము ప్రత్యక్ష పన్నులకంటే పరోక్ష పన్నుల వాటా ఎక్కువ ఉంది.
2) 2009-10లో పరోక్ష పన్నులకంటే ప్రత్యక్ష పన్నుల వాటా ఎక్కువ ఉంది.
3) 2008-09లో సేవా పన్ను వాటా పన్ను రాబడిలో 15% పైగా ఉంది.
4) పరోక్ష పన్నుల్లో సేవాపన్ను మినహా మిగిలిన పన్నులు తగ్గుచున్న ధోరణి కనబరుస్తున్నవి.

78) 2011-12 బడ్జెట్‌కు సంబంధించి సరికానిది.

1) పన్నురాయితీ పొందేందుకు వృద్ధుల వయస్సును 65 నుంచి 60 తగ్గించెను.
2) దేశీయ కంపెనీలపై విధించే సర్ చార్జ్‌ను 5% కి తగ్గించెను.
3) సేవాపన్ను రేటు 12% నుంచి 10%కి తగ్గించెను.
4) 80 సం॥లు దాటిన అధిక వయోవృద్ధులకు 5 లక్షల వరకూ పన్నుమినహాయింపు ప్రకటించెను.

79) GDP లో ప్రత్యక్ష పన్నుల నిష్పత్తి పెరుగుతుంటే ఆర్థిక వ్యవస్థ ఈ దిశగా మారుతున్నట్లు.

ఎ) ఆదాయ పంపిణిలో అసమానతలు
బి) పురోగామి పన్ను నిర్మాణం
సి) ఆదాయ పంపిణిలో సమానతలు
డి) అనుపాత పన్ను నిర్మాణం

1) a, b, c, d   2) a, d
3) b, c   4) a, b

80) నూతన ఆధార సంవత్సరం ఆధారంగా తయారుచేసే WPI లో వివిధ అంశాలకు లభించిన భారితం ఆధారంగా అవి వరుసగా (ఎక్కువ భారితం నుండి తక్కువకు).

1) ప్రాథమిక వస్తువులు- ఫ్యూయల్, శక్తి-మాన్యు ఫాక్చుర్డ్ వస్తువులు.
2) ప్రాథమిక వస్తువులు-మాన్యుఫాక్చుర్డ్ వస్తువులు- ఫ్యూయల్, శక్తి
3) మాన్యు ఫాక్చుర్డ్ వస్తువులు- ప్రాథమిక వస్తువులు- ఫ్యూయల్, శక్తి.
4) మాన్యు ఫాక్చుర్డ్ వస్తువులు- ఫ్యూయల్,శక్తి- ప్రాథమిక వస్తువులు.

81) క్రింది వానిలో ఐచ్ఛిక ద్రవ్యం ఏది

1. చెక్కులు   2. డ్రాఫ్టులు
3. వినిమయ బిల్లులు   4. డిబెంచర్లు
5. కరెన్సీ

1) 1,2 మరియు 4   2) 1,2,3 మరియు 5
3) 1.2 మాత్రమే   4) 1.2.3 మరియు 4

82) గత 5 సంవత్సరాలనుంచి GDP లో వివిధ ఋణాల శాతము.

1) GDP లో అంతర్గత ఋణాశాతం తగ్గుచున్నది
2) GDP లో బహిర్గత ఋణశాతం తగ్గుచున్నది
3) GDP లో మొత్తం ఋణశాతం పెరుగుచున్నది
4) 1&2 సరియైనవి.

83) క్రింది వానిలో ద్రవ్య డిమాండ్‌తో ధనాత్మక సంబంధం కలిగి ఉండేది?

1. ఆదాయ స్థాయి   2. వడ్డీరేటు
3. ధరల స్థాయి

1) 1 మాత్రమే   2) 1 మరియు 2
3) 1,2 మరియు 3   4) 1 మరియు 3

84) క్రింది వానిలో సరియైనది ఏది?

1. ద్రవ్య సప్లైకి సంబంధించి Liquidity Approach ను ప్రతిపాదించినది గుర్లె మరియు షా
2. ముందు జాగ్రత్త కొరకు ద్రవ్య డిమాండ్ ఆదాయ అవ్యాకోచత్వాన్ని కలిగి ఉంటుంది
3. వ్యాపార, వ్యవహారాల ద్రవ్య డిమాండ్ కీన్స్ ప్రకారం వడ్డీ రేటుతో అవ్యాకోచత్వ సంబంధాన్ని కలిగి ఉంటుంది
4. అంచనా వ్యాపార ద్రవ్య డిమాండ్ వడ్డీ రేటుతో వ్యాకోచత్వ సంబంధాన్ని కలిగి ఉంటుంది

1) 1 మరియు 3   2) 1 మరియు 2
3) 3 మరియు 4   4) 1,2,3 మరియు 4

85) ద్రవ్యత్వాభిరుచి అనగా

1) సంపద పరిమాణాన్ని ద్రవ్యరూపంలో ఉంచుకొనుట
2) సంపదలో కొంత భాగాన్ని ద్రవ్యంగా ఉంచుట
3) సంపదగా కంటే ద్రవ్యరూపంలో ద్రవ్యంగా ఉంచాలనే కోరిక
4) వార్షికాదాయంలో కొంత అనుపాతాన్ని ద్రవ్యంగా ఉంచుట

86) కీన్స్ ద్రవ్య డిమాండ్ వ్యక్తపరిచేది?

1) $R(L_1) + Y(L_2)$
2) $L_1(Y) + L_2(r)$
3) $L_1(r) + L_2(Y)$
4) None of the above

87) క్రింది వానిని జతచేయండి?

| జాబితా -1 | జాబితా -2 |
|---|---|
| ఎ. మిల్టన్ ఫ్రీడ్‌మన్ | 1. స్టేగ్ ఫ్లేషన్ |
| బి. కిన్లే | 2. అనుషంగిక విధులు |
| సి. శామ్యూల్‌సన్ | 3. తటస్థ ద్రవ్యవిధానం |
| డి. హేయక్ | 4. తాత్కలిక కొనుగోలు శక్తి నిలయము |

| | ఎ | బి | సి | డి |
|---|---|---|---|---|
| 1) | 4 | 2 | 3 | 1 |
| 2) | 3 | 2 | 1 | 4 |
| 3) | 3 | 2 | 4 | 1 |
| 4) | 4 | 2 | 1 | 3 |

88) దీర్ఘకాలంలో ఫిలిప్స్ వక్రరేఖ
1) సమాంతరంగా ఉండి ద్రవ్యోల్బణానికి, నిరుద్యోగితకి మధ్య No trade off ను తెలుపును
2) Vertical గా ఉండి ద్రవ్యోల్బణానికి నిరుద్యోగితకు మధ్య No trade off ను తెలుపును
3) ఎడమ నుంచి కుడికి క్రిందికి వాలి ద్రవ్యోల్బణము, నిరుద్యోగిత మధ్య సంబంధాన్ని తెలుపును
4) ఊహించలేము

89) ఒక ప్రాథమిక డిపాజిట్ వల్ల మొత్తం 40వేలకోట్ల పరపతి విస్తరణ జరిగింది. పరపతి గుణకం 20 అయినపుడు ప్రాథమిక డిపాజిట్ ఎంత ఉండగలదు?
1) 2000 కోట్లు    2) 200 కోట్లు
3) 20వేల కోట్లు    4) 1000 కోట్లు

90) ద్రవ్యోల్బణంను ఎదుర్కొనేందుకు తాత్కలిక చర్య (Temporary Remedy) ?
1) పన్నులు పెంచుట
2) పన్నులు తగ్గించుట
3) దిగుమతులు పెంచుట
4) ఉత్పత్తులను పెంచుట

91) Bank Rate ను కొన్ని సందర్భాలలో Penal రేటు అని పిలవడానికి కారణం
1) మార్కెట్‌లోని డిస్కౌంట్ రేటుకి ఇది సమానంగా ఉంటుంది
2) మార్కెట్ రేటు కంటే ఎక్కువగా ఉంటుంది
3) ఆంక్షలను విధించేందుకే దీనిని ఉపయోగిస్తారు కాబట్టి
4) పైవన్నియు

92) క్రింది వానిని జతచేయండి

| జాబితా -1 | జాబితా -2 |
|---|---|
| ఎ. ఫైనాన్షియల్ మార్కెట్ | 1. క్రెడిట్ మార్కెట్ |
| బి. ద్రవ్య మార్కెట్ | 2. దీర్ఘకాల నిధులకు చెందిన మార్కెట్ |
| సి. మూలధన మార్కెట్ | 3. స్వల్పకాల నిధులకు చెందిన మార్కెట్ |
| డి. కాల్ మనే మార్కెట్ | 4. అతిస్వల్ప కాల నిధులకు సంబంధించిన మార్కెట్ |

1) ఎ-1 బి-2 సి-3 డి-4
2) ఎ-1 బి-3 సి-2 డి-4
3) ఎ-2 బి-3 సి-1 డి-4
4) ఎ-4 బి-2 సి-3 డి-1

93) క్రింది వాక్యాలలో
1. Reserve - deposit Ratio తక్కువుంటే ద్రవ్యగుణకం ఎక్కువుంటుంది
2. Monetary base ఎక్కువుంటే, ద్రవ్య సప్లయి ఎక్కువుంటుంది
3. Monetary base ఎక్కువుంటే, ద్రవ్యసప్లయి తక్కువుంటుంది

సరియైనది ఎన్నుకొనండి.
1. 1 మాత్రమే    2. 1 మరియు 2
3. 1 మరియు 3    4. 3 మాత్రమే

94) క్రింది వానిలో Dis Inflation ను తెల్పేది
1. దేశంలో అధిక ద్రవ్యోల్బణరేటు అధిక నిరుద్యోగితరేటు కల్సి ఉండుట
2. ద్రవ్యోల్బణ వెనుతిరుగు ప్రక్రియ కాని నిరుద్యోగిత సృషించకుండా, ఉత్పత్తి తగ్గకుండా ఉండేది
3. Depression నుంచి బయటపడెందుకు ధరలు పెంచే విధానం
4. ద్రవ్యోల్బణం వెనుతిరుగుచూ, ఉద్యోగిత, ఉత్పత్తి తగ్గె స్థితి

95) క్రిందివానిలో పన్నేతర రాబడి ఏది?
ఎ. కార్లపై దిగుమతి సుంకాలు, చెక్‌పాయింట్ వద్ద ఆక్ట్రాయి
బి. బివరేజ్ పై ఎక్సైజ్, మ్యూజియంలపై ఎంట్రన్స్‌ఫీ
సి. మెడికల్ సౌకర్యంపై, హాస్పిటల్ ఫీ, టి.వి. ప్రసారలపై ఆదాయం
డి. మైన్స్, అడవులపై రాయల్టీ
ఇ. సుప్రీంకోర్టు మినహా కోర్టులలో తీసుకొనే ఫీజులు
1. ఎ, బి, & సి    2. డి & ఇ
3. సి, డి, & ఇ    4. బి, సి, డి & ఇ

96) క్రిందివానిలో సరియైనది ఏది?

1. ఇతర పార్టీలకు ప్రభుత్వం ఇచ్చిన రుణాలపై వచ్చిన వడ్డీ – మూలధన రాబడి
2. ప్రాజెక్ట్‌ల నిర్వహణకు అయ్యే వ్యయం – మూలధన వ్యయం
3. ప్రభుత్వ రంగ సంస్థల డివిడెండ్‌లు, ప్రాఫిట్స్ – రెవెన్యూ రాబడి
4. 13వ విత్త సంఘం నిధుల పంపిణిలో అధికప్రాధాన్యత ఇచ్చినది – జనాభా, విస్తీర్ణం

1. 1 & 2 2. 2 & 3
3. 3 & 4 4. 3 మాత్రమే

97) క్రింది వానిని జతచేయండి

ఎ. రెవెన్యూలోటు 1. మొత్తం వ్యయం, రాబడి మధ్య అంతరం
బి. కోశలోటు 2. రెవెన్యూ రాబడి కంటే రెవెన్యూ వ్యయ అధిక్యత
సి. ప్రాథమిక లోటు 3. కోశలోటు నుంచి వడ్డీ చెల్లింపులు మినహాయింపు
డి. బడ్జెటరీ లోటు 4. మొత్తం వ్యయం, రెవెన్యూ రాబడులు + రుణేతర మూలధనరాబడులు మధ్య వ్యత్యాసం

ఎ బి సి డి
1. 1 3 4 2
2. 2 4 3 1
3. 2 3 4 1
4. 1 4 3 2

98) క్రింది వానిలో సరియైనది ఏది?

1. కోశలోటు – GDP
2. ప్రాథమికలోటు – ద్రవ్యసప్లయి
3. Monetised deficit – వడ్డీ చెల్లింపులు
4. బడ్జెట్ లోటు – రెవెన్యూ వ్యయం మరియు రెవెన్యూ రాబడి

99) క్రిందివానిలో వ్యయప్రేరిత ద్రవ్యోల్బణానికి కారణం

1. లోటు విత్తం
2. వడ్డీరేటులు పెరుగుట
3. జనాభా పెరుగుదల
4. చమురు ధరలు పెరుగుట
5. ప్రభుత్వ వ్యయం పెరుగుట

క్రింది కొడ్‌నుపయోగించి సరియైనది ఎన్నుకొనండి.

1. 2, 4 & 5 2. 2 & 4
3. 1, 2 & 4 4. 1, 3 & 5

100) స్థూల కోశలోటులో రెవెన్యూలోటు నిష్పత్తి పెరుగుట దీనిని తెల్పును

1. పెట్టుబడి పెరుగుదల
2. అప్పు తీసుకున్న నిధులు దిగుమతులుకై వాడుట పెరుగుదల
3. అప్పు తీసుకున్న నిధులు రుణంఇచ్చుటకై వాడుట పెరుగుదల
4. అప్పు తీసుకున్న నిధులు రెవెన్యూ ఉద్దేశం కొరకు వాడుట పెరుగుట

## KEY

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 3 | 11) 4 | 21) 3 | 31) 2 | 41) 3 | 51) 2 | 61) 2 | 71) 4 | 81) 4 | 91) 2 |
| 2) 3 | 12) 2 | 22) 3 | 32) 2 | 42) 1 | 52) 4 | 62) 1 | 72) 2 | 82) 4 | 92) 2 |
| 3) 3 | 13) 2 | 23) 1 | 33) 3 | 43) 1 | 53) 3 | 63) 1 | 73) 1 | 83) 4 | 93) 2 |
| 4) 2 | 14) 4 | 24) 3 | 34) 2 | 44) 4 | 54) 3 | 64) 4 | 74) 3 | 84) 3 | 94) 2 |
| 5) 1 | 15) 3 | 25) 4 | 35) 3 | 45) 4 | 55) 4 | 65) 1 | 75) 1 | 85) 3 | 95) 3 |
| 6) 2 | 16) 4 | 26) 3 | 36) 2 | 46) 3 | 56) 4 | 66) 3 | 76) 2 | 86) 2 | 96) 4 |
| 7) 4 | 17) 2 | 27) 1 | 37) 4 | 47) 2 | 57) 1 | 67) 4 | 77) 3 | 87) 4 | 97) 2 |
| 8) 3 | 18) 3 | 28) 1 | 38) 2 | 48) 3 | 58) 4 | 68) 3 | 78) 3 | 88) 2 | 98) 1 |
| 9) 3 | 19) 1 | 29) 2 | 39) 4 | 49) 3 | 59) 4 | 69) 4 | 79) 3 | 89) 1 | 99) 2 |
| 10) 2 | 20) 4 | 30) 2 | 40) 3 | 50) 1 | 60) 4 | 70) 4 | 80) 3 | 90) 3 | 100) 4 |